క్లుప్తంగా

ఘనంగా సాకల లచ్చమ్మ పేరంటాల జాతర



మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

బూర్జ: మండల కేంద్రం బూర్జలో సోమవారం సాకల లచ్చమ్మ పేరంటాల గుడి వద్ద జాతర ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటారు. స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి జనం పెద్ద ఎత్తున హాజరుకానున్నారు.

క్విజ్ పోటీల విజేత గూనానపేట



విజేతగా నిలిచిన గూనానపేట జట్టు

పొందూరు: మండలంలోని బురిడికంచరాంలో సోమవారం జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. గూనానపేట ప్రథమ, బురిడికంచరాం ద్వితీయ, నందివాడ జట్లు తృతీయ స్థానాల్లో నిలిచాయి. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వి.రాజారావు, పి.వేణుగోపాలరావు, వి.గోవింద, జి.ఎ.నాయుడు, ఎ.వి.శ్రీనివాసరావు, వి.జగదీష్, వి.వెంకటరమణ, వి.దామోదర్, ఏ.ప్రసాద్, వి.లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల వితరణ

సారవకోట: భోగి పండుగను పురస్కరించుకుని మండల కేంద్రం సారవకోటలో డోకి సూర్య ప్రకాశరావు, పీఈ సత్యనారాయణలు పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రికెట్ పోటీల విజేత మజ్జిలిపేట



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న ఎంపీటీసీ మోహన్

పొందూరు: పొందూరు ఎస్‌ఆర్‌ఎన్ కాలనీలో ఎనిమిది రోజులుగా నిర్వహించిన డోకి అప్పారావు చైతన్య జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా మజ్జిలిపేట నిలిచింది. సూర్యోదయ యువజన సేవాసంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో జి.సిగడాం, ఎచ్చెర్ల, రణస్థలం, ఆమదాలవలస, శ్రీకాకుళం, రాగోలు, పొందూరు తదితర మండలాలకు చెందిన 36 జట్లు పాల్గొనగా విజేతగా నిలిచిన మజ్జిలిపేటకు రూ.10 వేలు, ద్వితీయ స్థానం సాధించిన పొందూరు జట్టుకు రూ.6వేలను ఎంపీటీసీ వడగ మోహన్ అందజేశారు. కార్యక్రమంలో చందక ఆదినారాయణ, డోకి చంద్రశేఖర్, బలగ శివ, రఘు, శివ పాల్గొన్నారు.

మినీ గోకులం షెడ్లు ప్రారంభం



మినీ గోకులం షెడ్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

బూర్జ: మండలంలోని డొంకలపర్త గ్రామంలో మినీ గోకులం షెడ్లను ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా కుళాయిలు ఏర్పాటు చేస్తామన్నారు. పాలకొండ ప్రధాన రహదారి నుంచి డొంకలపర్త మలుపు వరకు వీధిలైట్లు వేయిస్తానన్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బలగ స్వామినాయుడు జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో విజేతగా నిలవడంతో ఎమ్మెల్యే సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు, మాజీ జెడ్పీటీసీ, ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణనాయుడు, నాయకులు పి.సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసిత కాలనీల్లో సంక్రాంతి సంబరాలు

కొత్తూరు: మండలంలోని మెట్టూరు బిట్-2 ఆర్‌ఆర్ కాలనీతో పాటు పలు నిర్వాసిత కాలనీల్లో సోమవారం యూత్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. యువకులు, చిన్నారులు, మహిళలకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.



నరసన్నపేట: గీతా మందిరంలో కల్యాణోత్సవం



సరుబుజ్జిలి: పురుషోత్తపురం భూనీలా సమేత రంగనాథస్వామి ఆలయంలో..



సారవకోట: చీడిపూడి కల్యాణ వేంకటేశ్వర ఆలయంలో..



సారవకోట: చీడిపూడి కల్యాణ వేంకటేశ్వర ఆలయంలో..

వైభవంగా గోదా రంగనాథుల కల్యాణం



ఎల్.ఎన్.పేట:తురకపేట సెంటర్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో..



కొత్తూరు: వేంకటేశ్వర స్వామి ఆలయంలో..

ధనుర్మాస ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల్లోని పలు ఆలయాలలో గోదా రంగనాథుల కల్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. నెల రోజుల పాటు నిర్వహించిన తిరుప్పావై ప్రవచనాలు ముగిశాయి. రోజుకొక పాశురాల పారాయణలతో ధనుర్మాస వ్రతాలను నిర్వహించిన భక్తులు గోదా రంగనాథుల విగ్రహాలను పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

– సాక్షి నెట్‌వర్క్



నరసన్నపేట: వేంకటేశ్వర స్వామి ఆలయంలో గోధారంగనాథుల కల్యాణోత్సవంలో పాల్గొన్న మహిళలు

మేలుకొలుపు సందడి



రాపాక గ్రామంలో భోగి పండగ సందర్భంగా సోమవారం మేలుకొలుపు సందడి నెలకొంది. యువకులంతా తెల్లవారుజామున శ్రీకృష్ణుడి భక్తిగీతాలను ఆలపించారు. ఇంటింటికి వెళ్లి సేకరించిన బియ్యంతో అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

- పొందూరు

అన్నంపేటలో అన్నసమారాధన



బూర్జ మండలం అన్నంపేటలో ధనుర్మాసం ముగింపులో భాగంగా కాశీవిశ్వేశ్వర భజన బృందం ఆధ్వర్యంలో సోమవారం అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

- బూర్జ

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



ఉర్లాం, జగ్గునాయుడుపేట గ్రామాల్లో సోమవారం త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథంపై ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా త్రైత సిద్ధాంతం–ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక తలసముద్రం కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ఉత్తరాయణంలో భోగి, సంక్రాంతి పండుగల విశిష్టత వివరించారు.

- నరసన్నపేట

భోగ భాగ్యాల భోగి

తెలుగింటి ముంగిట భోగి మంటలు వెలుగులీనాయి. మూడు రోజుల వేడుకల్లో భాగంగా మొదటిగా భోగి పండగను సోమవారం ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల వ్యాప్తంగా ప్రజలు భోగి మంటలు వెలిగించారు. ఈ సందర్భంగా పలువురు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులకు భోగిపండ్లు పోసి సందడి చేశారు.

- సాక్షి నెట్‌వర్క్



కొత్తూరు: మెట్టూరు బిట్-2 ఆర్‌ఆర్ కాలనీలో భోగి మంట



నరసన్నపేట: జమ్ములో భోగి మంట సందడి



సారవకోట: భోగి మంటలో పిడకలు వేస్తున్న చిన్నారులు



ఆమదాలవలస: కాలేజీవీధిలో భోగి మంట వద్ద వైఎస్సార్‌సీపీ మాజీ ఫ్లోర్‌లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్



జలుమూరు: శ్రీముఖలింగంలో భోగి మంట వెలిగిస్తున్న అర్చకులు, స్థానికులు



హిరమండలం: భోగి మంట వద్ద సందడి



సరుబుజ్జిలి: పురుషోత్తపురంలో భోగి వేడుకల్లో యువకులు



ఎల్.ఎన్.పేట: తురకపేట సెంటర్‌లో భోగి మంట వద్ద యువకులు, పెద్దలు



పాతపట్నంలో భోగిమంట



బూర్జ: డొంకలపర్త గ్రామంలో భోగిమంట



కొత్తూరు: భోగి మంటలో పిడకలు, కలప వేస్తున్న కొత్తూరు గ్రామస్తులు



ఆమదాలవలస: మోనింగివారివీధిలో భోగి మంట వద్ద విద్యార్థుల సందడి

వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేద్దాం

బూర్జ: మండలంలోని ఉప్పినివలస ఎంపీటీసీ, బూర్జ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కరణం కృష్ణమూర్తినాయుడిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇటీవల జిల్లా కమిటీ ఆర్గనైజేషన్ సెక్రటరీగా నియమించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన సోమవారం ఆమదాలవలసలోని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం నివాసానికి మండల నాయకులతో కలిసి వెళ్లారు. తనకు పదవి లభించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఖండాపు గోవిందరావు, మండల ప్రత్యేకాహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, మామిడివలస ఎంపీటీసీ గుమ్మడి రాంబాబు, మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, వైకుంఠపురం గ్రామ సర్పంచ్ బి.వి.సత్యం, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బూర్జ: తమ్మినేని సీతారాంతో కరణం కృష్ణమూర్తినాయుడు, నాయకులు

● హిరమండలం: వైఎస్సార్ సీపీ జిల్లా జనరల్ సెక్రటరీగా నియమించిన పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటానని ఎ.వి.సురేష్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే రెడ్డిశాంతిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.



ఎ.వి.సురేష్ వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి

● సరుబుజ్జిలి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కింజరాపు సురేష్‌బాబు సోమవారం పేర్కొన్నారు. ఈయన తండ్రి కింజరాపు దాసునాయుడు ఆమదాలవలస మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గతంలో పని చేశారు. తాజాగా సురేష్‌బాబుకు జిల్లా ఉపాధ్యక్షుడిగా పదవి రావడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తనకు పదవి లభించినందున మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, ఆమదాలవలస నియోజకవర్గ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



కింజరాపు సురేష్‌బాబు, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు

15న ఉజ్జయిని మహంకాళి ఆలయ వార్షికోత్సవం



ఉజ్జయిని మహంకాళి అమ్మవారు

సారవకోట : మండల కేంద్రం సారవకోటలోని ఉజ్జయిని మహంకాళి ఆలయ 23వ వార్షికోత్సవం బుధవారం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయం ప్రతిష్ఠించిన నాటి నుంచి ప్రతి ఏటా కనుమ పండుగ నాడు వార్షికోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సామూహిక కుంకుమార్చనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

గ్యాస్ వినియోగదారులకు మెరుగైన సేవలు



విజేతలను ప్రకటిస్తున్న ఏజీపీ సత్యనారాయణ

నరసన్నపేట: స్థానిక ధర్మాన రామలింగన్నాయుడు హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ ద్వారా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని స్థానిక మెజిస్ట్రేట్ కోర్టు ఏజీపీ గొండు సత్యనారాయణ అన్నారు. హెచ్‌పీ గ్యాస్ గోల్డెన్ జూబ్లీ క్యాంపెయిన్‌లో భాగంగా నాలుగు నెలల్లో ఏజెన్సీ వద్ద కొనుగోళ్లు చేసిన వినియోగదారులకు కంపెనీ ఆదేశాల మేరకు సోమవారం బంపర్ డ్రా నిర్వహించారు. భూదేవి, తొగరాపు ఆదిలక్ష్మి, గంగరాపు వెంకటరమణలు బహుమతులు గెలుచుకున్నారు. కార్యక్రమంలో ఏజెన్సీ సిబ్బంది, గ్యాస్ వినియోగదారులు పాల్గొన్నారు.

సోమాలమ్మ వార్షికోత్సవాలు ప్రారంభం

సరుబుజ్జిలి: చిన్నపాలెం గ్రామ సమీపంలోని దంతపురి క్షేత్రంలో సోమాలమ్మ దుర్గాంబ 22వ వార్షికోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు మావుడూరి కృష్ణారావు శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమపూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మెండ సూర్యారావు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.